క్లుప్తంగా

ఘనంగా అయ్యప్పస్వామికి పూజలు



అలంకరణలో అయ్యప్పస్వామి

పోరుమామిళ్ల : అయ్యప్పస్వామి పుట్టినరోజు సందర్భంగా పట్టణంలోని అయప్ప గుడిలో బుధవారం భక్తులు ఘనంగా పూజలు నిర్వహించారు. శివాలయం గౌరవ అధ్యక్షుడు తులసి సుధాకర్ అధ్యక్షతన అభిషేకం చేయించారు. అర్చకులు అయ్యప్పస్వామిని ఘనంగా అలంకరించారు.

నేడు 'ఫ్యామిలీ ఫిజీషియన్' ప్రారంభం

ప్రొద్దుటూరు రైం మండలంలోని గోపవరం సచివాలయం–1లో గురువారం ఫ్యామిలీ ఫిజీషియన్ విధానాన్ని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి ప్రారంభించనున్నారు. ఈ మేరకు డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ శాంతికళ బుధవారం ఎమ్మెల్యే స్వగృహంలో ఆయనను కలిసి ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారులు డాక్టర్లు హనీఫ్‌బాబా, శ్రీనివాసులు, సీహెచ్‌ఓ కృష్ణమ్మ, హెల్త్ ఎడ్యుకేటర్స్ వెంకటేశ్వర్లు, శోభారాణి, సూపర్‌వైజర్లు ప్రసాద్, చంద్రకళ పాల్గొన్నారు.

నేడు అన్నపుశాస్త్రులపల్లెలో..

దువ్వూరు : మండల పరిధిలోని అన్నపుశాస్త్రులపల్లె గ్రామంలో గురువారం ఉదయం 10 గంటలకు జిల్లా స్థాయి ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి రమణారెడ్డి బుధవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి, కలెక్టర్ విజయరామరాజు, జేసీ సాయికాంత్‌వర్మ, ఉన్నతాధికారులు పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు.

అన్నదానం

పోరుమామిళ్ల : కమ్మవారిపల్లెకు చెందిన పచ్చా వెంగయ్య 2018లో ఒంటిమిట్టలో జరిగే సీతారాముల కల్యాణం చూసేందుకు వెళ్లి భారీగా వచ్చిన గాలివానలో విద్యుత్‌స్తంభం ఆయనపై పడటంతో అక్కడే ప్రాణాలు విడిచారు. ఆయన వర్ధంతి సందర్భంగా బుధవారం స్థానిక వెంగమాంబ ఉన్నత పాఠశాలలో పాఠశాల యాజమాన్యం పుల్లప్పనాయుడు ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.

చేతిరాత నిపుణుడికి గురుదేవోభవ అవార్డు



అవార్డు అందుకుంటున్న మల్లేశ్వరరెడ్డి

కలసపాడు : మండలంలోని మామిళ్ళపల్లెకు చెందిన చేతిరాత నిపుణుడు మన్నెం మల్లేశ్వర్ రెడ్డి జాతీయస్థాయి ఉత్తమ గురుదేవోభవ అవార్డు అందుకున్నారు. మంగళవారం గుంటూరులో పెన్షనర్స్ భవన్‌లో జరిగిన అమరావతి జాతీయస్థాయి ఒలంపియాడ్ 4వ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో జాతీయ స్థాయి ఉత్తమ గురుదేవోభవ అవార్డును జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణరెడ్డి, ఒలంపియాడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు లక్ష్మణరావు, హ్యాండ్ రైటింగ్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి హుస్సేన్‌లు అవార్డు, మెమొంటోను అందజేసి మల్లేశ్వర్‌రెడ్డిని సన్మానించారు.

చిరుద్యోగికి ఆర్థిక సాయం



డబ్బు అందిస్తున్న మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి

ప్రొద్దుటూరు : స్థానిక 45వ వార్డు సచివాలయ అడ్మిన్ పవన్ కుమార్ రెడ్డి ఇటీవల పన్నుల డబ్బు రూ.2.86 లక్షలు ఐసీసీ బ్యాంకులో డిపాజిట్ చేసేందుకు వెళ్లగా దొంగలు కాజేసిన విషయం తెలిసిందే. స్పందించిన మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి రూ.లక్ష, సచివాలయ కన్వీనర్ కాకర్ల నాగేశారెడ్డి రూ.50వేలు మొత్తం రూ.1.50లక్షలు మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య చేతుల మీదుగా పవన్‌కుమార్‌రెడ్డికి అందించారు. మోసపోయిన చిరు ఉద్యోగిపై ఆర్థిక భారం పడకూడదనే ఉద్దేశంతో ఈ డబ్బు ఇచ్చినట్లు మున్సిపల్ వైస్ చైర్మన్ తెలిపారు.

నల్లబ్యాడ్జీలతో ఆర్టీసీ ఉద్యోగుల నిరసన

ప్రొద్దుటూరు : స్థానిక ఆర్టీసీ డిపో వద్ద బుధవారం ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలతో ఉద్యోగులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా డిపో కార్యదర్శి బీసీ శేఖర్ మాట్లాడుతూ తమ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జోనల్ ట్రెజరర్ పీఎస్‌పీ రెడ్డి, ఆర్‌వీకే రెడ్డి, వంశీ, ఆర్డీ బాబు, సుబ్బయ్య, గ్యారేజ్ కార్యదర్శి శివ, శంకర్‌రెడ్డి, మగ్బూల్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి

ప్రొద్దుటూరు : డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయమని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద రెడ్డి తెలిపారు. స్థానిక 4వ వార్డు సచివాలయంలో బుధవారం బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. ఆయన సమసమాజ స్థాపన కోసం అవిశ్రాంత పోరాటం చేశారన్నారు. కార్యక్రమంలో పద్మశాలి కార్పొరేషన్ చైర్‌పర్సన్ జింకా విజయలక్ష్మి, కౌన్సిలర్ వరికూటి ఓబుళరెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ వల్లూరు నాగేంద్రారెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి పగిడాల దస్తగిరి, ఏపీఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి సుధాకర్‌మాదిగ, సంచార జాతుల సంఘం నాయకుడు పసుపులేటి శివకృష్ణ, కొండయ్య, చింతల మారయ్య పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సేవా కేంద్రంలో..

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక ఉపాధ్యాయ సేవా కేంద్రంలో బుధవారం బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షుడు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ బాబు జగ్జీవన్‌రామ్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో విజయమోహన్‌రెడ్డి, కోటా ఓబుళరెడ్డి, మాధవరెడ్డి, వెంకటప్రసాద్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

పోరుమామిళ్ల : స్థానిక ఎస్టీయూ రీజనల్ కార్యాలయంలో కన్వీనర్ పుల్లయ్య అధ్యక్షతన బాబు జగ్జీవన్‌రామ్ 116వ జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించాయి. అలాగే దివంగత ఉపాధ్యాయ నేత వీణ విజయరామరాజు వర్ధంతిని కూడా నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా నాయకులు, పోరుమామిళ్ల, కాశినాయన మండలాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు. అలాగే ఏపీటీఎఫ్ స్థానిక ప్రాంతీయ కార్యాలయంలో బుధవారం జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళి అర్పించారు. అలాగే ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం(అపస్) ఆధ్వర్యంలో, స్థానిక అంబేడ్కర్ భవన్‌లో ఏపీ దళిత వేదిక ఆధ్వర్యంలో రాష్ట్ర సంక్షేమ కార్యదర్శి యోహాన్ తదితరులు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళి అర్పించారు. అనంతరం ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో అంబేడ్కర్ సర్కిల్ నుంచి ర్యాలీ నిర్వహించి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బహిరంగసభ నిర్వహించారు.



పోరుమామిళ్ల పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న వివిధ సంఘాల నాయకులు

ఆదర్శప్రాయుడు జగ్జీవన్‌రామ్

బద్వేలు అర్బన్ : బాబూ జగ్జీవన్‌రామ్ నేటితరానికి ఆదర్శప్రాయుడు అని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ డాక్టర్ హెచ్.వెంకటసుబ్బయ్య, మహనీయుల ఉత్సవ కమిటీ కన్వీనర్ తలారిరత్నంలు తెలిపారు. ఆయన 116వ జయంతిని పురస్కరించుకుని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఐక్యవేదిక, మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ జగ్జీవన్‌రామ్ విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం సిద్దవటం రోడ్డులోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో జగ్జీవన్‌రామ్ విగ్రహ నిర్మాణ కమిటీ అధ్యక్షులు వై.ఓబయ్య, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు విజయకుమార్, సంఘమిత్ర అధ్యక్షుడు సొద్దలపెంచలయ్య, దళిత, బీసీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జగ్జీవన్ రామ్‌కు నివాళి

మైదుకూరు : పట్టణంలో బుధవారం దేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ 116వ జయంతి సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు ఘనంగా నివాళి అర్పించారు. దేశ ప్రగతికి, దళితుల అభ్యున్నతికి జగ్జీవన్‌రామ్ పాటుపడ్డారని వారు పేర్కొన్నారు. అనంతరం స్థానికంగా ఉన్న నిరాశ్రయులకు అల్పాహారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ మానికింది వెంకటేష్, సంజీవ్, జయచంద్ర, చెన్నయ్య, కై లాస్, కై పు భాస్కర్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

జగజ్జీవన్ రామ్ జీవితం అందరికి ఆదర్శం

ఖాజీపేట : నేటి తరం బాబు జగ్జీవన్ రామ్‌ను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని ఖాజీపేట మండల ఎమ్మార్పీఎస్ కన్వీనర్ విజయభాస్కర్ తెలిపారు. బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి ఉత్సవాలను మండలంలోని దళిత సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ కూడలి నుంచి షాదీఖానా వరకు జగజ్జీవన్ రామ్ చిత్రపటాన్ని ఊరేగింపుగా తీసుకెళ్లారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయనకు ఘన నివాళి అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నతనం నుంచే ఎన్నో కష్టాలను ఓర్చుకుంటూ ఉన్నత శిఖరాలకు ఆయన చేరుకున్నారన్నారు. ఆయన పోరాట స్ఫూర్తి అభినందనీయమన్నారు. కార్యక్రమంలో పుల్లూరు సర్పంచ్ ఏసురత్నం, జోనస్, బీసీ నాయకులు దస్తగిరిబాబు, మాల మహాసేన జిల్లా అధ్యక్షుడు పెద్ద ఓబులేసు, ఎమ్మార్పీఎస్ నాయకులు జయరామయ్య, మరియన్న, రవి, రత్నస్వామి, బాలశౌరితో పాటు సభ్యులు పాల్గొన్నారు.



ప్రొద్దుటూరులో బాబుజగ్జీవన్ రామ్‌కు నివాళి అర్పిస్తున్న ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి



మైదుకూరు: బాబు జగ్జీవన్ రామ్‌కు నివాళి అర్పిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

నేడు, రేపు గుడిపాడులో గడప గడపకు కార్యక్రమం

దువ్వూరు : మండల పరిధిలోని గుడిపాడులో గురు, శుక్రవారాల్లో మధ్యాహ్నం 3 గంటల నుంచి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి బుధవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో అధికారులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొనాలని కోరారు.

నేడు వైఎస్సార్ ఆసరా పంపిణీ

కాశినాయన : వైఎస్సార్ ఆసరా మూడవ విడత మెగా చెక్కు పంపిణీ కార్యక్రమం నరసాపురంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉదయం 9:30 గంటలకు ఉంటుందని ఏపీఎం వీరాంజనేయులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ హాజరవుతారని తెలిపారు. డ్వాక్రా మహిళలు ఈ కార్యక్రమానికి తప్పకుండా హాజరు కావాలని కోరారు.

నేటి నుంచి హుసేన్‌వలి స్వామి ఉరుసు

దువ్వూరు : మండల పరిధిలోని మీర్జఖాన్‌పల్లె గ్రామంలో వెలసిన శ్రీ నెమళ్లదిన్నె హుసేన్‌వలి స్వామి ఉరుసు గురు, శుక్రవారాల్లో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు బుధవారం తెలిపారు. గురువారం గంధం, శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి జీవిత చరిత్ర నాటకం, శుక్రవారం ఉరుసు నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఉరుసు సందర్భంగా ఓల్డ్ కేటగిరి వృషభాలకు బండలాగుడు పోటీలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ రెండు రోజులపాటు అన్నదానం చేయనున్నట్లు పేర్కొన్నారు.

మహిళా సాధికారతే జగనన్న లక్ష్యం

బద్వేలు: మహిళల ఉన్నతే సమాజ అభివృద్ధికి మూలంగా భావించి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలతో ముందుకు సాగుతున్నారని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, బద్వేలు ఎమ్మెల్యే డాక్టర్ దాసరి సుధలు తెలిపారు. బుధవారం వైఎస్సార్ ఆసరా మూడో విడత సంబరాల్లో భాగంగా పోరుమామిళ్లలోని జూనియర్ కళాశాల గ్రౌండ్‌లో చెక్కు పంపిణీ కార్యక్రమాన్ని ఏరియా కోఆర్డినేటర్ సుబ్బారెడ్డి అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని 844 స్వయం సహాయక సంఘాలకు సంబంధించి రుణాల మాఫీకి రూ.7.85 కోట్ల చెక్కును మహిళలకు అందజేసి మాట్లాడారు. గత టీడీపీ హయాంలో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రజలను మోసం చేశారన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులు రూ.వెయ్యి కోట్లు పైనే ఉన్నాయన్నారు. సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లిన వెంటనే మంజూరు చేస్తున్నారంటే ఆయనకు బద్వేలు నియోజకవర్గంపై ఉన్న అభిమానం తెలుసుకోవచ్చన్నారు. అనంతరం జగనన్నే మా భవిష్యత్తు పోస్టర్లను విడుదల చేశారు. మహిళలు సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞత చాటుకున్నారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి సలహాదారు నాగార్జునరెడ్డి, మార్కెట్‌యర్డు మాజీ వైస్ చైర్మన్ కల్లూరు రమణారెడ్డి, జడ్పీటీసీ ముత్యాల ప్రసాద్, ఎంపీపీ సీఎం బాషా, వైస్ ఎంపీపీ చెన్ను రాజశేఖర్, రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ శారదమ్మ, సాంస్కృతిక, నృత్య కళామండలి డైరెక్టర్ శకునాల ఈశ్వరమ్మ, స్థానిక ఉప సర్పంచ్ రాళ్లపల్లి రవి, నాయకులు వెంగల్‌రెడ్డి, రాళ్లపల్లి నరసింహులు, ప్రత్యేకాధికారి డాక్టర్ చంద్రశేఖర్, ఎంపీడీఓ నూర్జహాన్, ఏపీఎం అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మెగా చెక్కును మహిళలకు అందజేస్తున్న ఎమ్మెల్సీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ

సీహెచ్‌సీ సిబ్బందిపై ఎమ్మెల్యే ఆగ్రహం

బద్వేలు : పోరుమామిళ్లలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్(సీహెచ్‌సీ) సిబ్బందిపై ఎమ్మెల్యే డాక్టర్ దాసరి సుధ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఆమె సీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేసి వైద్యులతో మాట్లాడారు. అనంతరం గైనకాలజిస్ట్ శ్రీలత సిబ్బంది తనకు సహకరించడంలేదని, మందలిస్తే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెడతామని బెదిరిస్తున్నారని ఎమ్మెల్యేకు తెలిపారు. దీనిపై స్టాఫ్ నర్సులు సుజాత, అరుణ, సరితలను పిలిపించారు. గతంలో కూడా సిబ్బందిపై ఫిర్యాదులు అందాయని దీనిపై ఎమ్మెల్యే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసి హెచ్చరించారు. అందరూ సమష్టిగా పని చేసి వైద్యసేవలు అందజేయాలని సూచించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ ముత్యాల ప్రసాద్, రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్ మహిళా పక్షపాతి

బ్రహ్మంగారిమఠం : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళా పక్షపాతి అని ఎమ్మెల్యే ఎస్. రఘురామిరెడ్డి తెలిపారు. బుధవారం బ్రహ్మంగారిమఠంలోని యోగివేమారెడ్డి రెడ్ల అన్నదాన సత్రం కళ్యాణ మండపంలో వైఎస్సార్ ఆసరా మూడవ విడత చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి మహిళా లక్షాధికారి కావాలనేది ప్రభుత్వం ధ్యేయమన్నారు. వైఎస్సార్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు ప్రతి ఒక్కటీ అమలు పరిచారన్నారు. అన్నిరంగాల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించిన ముఖ్యమంత్రి జగన్ అని తెలిపారు. గతంలో అధికారంలో ఉన్న చంద్రబాబునాయుడు మహిళలకు ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చలేదని ఆరోపించారు. అందుకే మహిళలు ఆయనకు విశ్రాంతి ఇచ్చారని అభిప్రాయపడ్డారు. బ్రహ్మంగారిమఠం మండలంలోని డ్వాక్రా సంఘం సభ్యులకు వైఎస్సార్ ఆశ్రా కింద రూ.3.02 కోట్లు మహిళల ఖాతాలలో జమకానుందన్నారు. సంక్షేమ ప్రభుత్వానికి అండగా నిలవాలని అభ్యర్థించారు. అనంతరం ఎంపీపీ సి.వీరనారాయణరెడ్డి, జెడ్పీటీసీ ఎం.రామగోవిందరెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో వెలుగు ఏపీఎం గొల్లపల్లె ప్రకాశరావు, సీసీలు కె.భాస్కర్, డి.నారాయణరావు, ఎ.అనంతయ్య, మండల సమాఖ్య ప్రతినిధులు కె.సౌజన్య, ఎం.రోషమ్మ, కె.మాధవి, గ్రామ అసిస్టెంట్లు, డ్వాక్రా సంఘం సభ్యులు, వివిధ గ్రామ పంచాయతీలకు చెందిన సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ కార్యకర్తలు, నాయకులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



బ్రహ్మంగారిమఠం: మెగా చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

7 నుంచి మా నమ్మకం నువ్వే జగన్

ఈ నెల 7 నుంచి నియోజకవర్గంలోని ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం ఉంటుందని ఎమ్మెల్యే ఎస్,రఘురామిరెడ్డి నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బుధవారం బి.మఠం ఎంపీడీఓ కార్యాలయంలోని ఎంపీపీ చాంబర్‌లో ఏర్పాటు చేసిన వైఎస్సార్‌సీపీ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు ప్రతి ఇంటికి సంక్షేమ పథకాల లబ్ధిని తెలియజేయాలన్నారు. పార్టీ నాయకులు వలంటీర్‌లను కలుపుకొని పోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మేకల రత్నకుమార్‌యాదవ్, జెడ్పీటీసీ ఎం.రామగోవిందరెడ్డి, ఎంపీపీ సి.వీరనారాయణరెడ్డి, సింగల్‌విండో అధ్యక్షుడు నేలటూరు సుబ్బారెడ్డి, సర్పంచ్‌లు ఎంపీటీసీలు నాయకులు పాల్గొన్నారు.

గృహ సారథులదే కీలక బాధ్యత

ఖాజీపేట : ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాల లబ్ధిని ప్రతి ఇంటికి వెళ్లి గృహసారథులు వివరించాలని ఎమ్మెల్యే రఘురామిరెడ్డి సూచించారు. ఖాజీపేటలోని బీఎంబీ కార్యాలయంలో మండలంలోని గృహసారథుల కన్వీనర్లు, నాయకులతో ఎమ్మెల్యే ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం అందించే లబ్ధి జాబితాతో కూడిన కిట్లను గృహసారథులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 7 నుంచి 20వ తేదీ వరకూ మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం జరుగుతుందని అన్నారు. ప్రతి 50 గృహాలకు ఇద్దరు గృహసారథులు ఉంటారని అన్నారు. వారు ప్రతి ఇంటికి వెళ్లి వారితో మాట్లాడాలని అన్నారు. వారి సూచనలు తీసుకోవాలని అన్నారు. వారి సమ్మతితో జగనన్న స్టిక్లర్లు అంటించాలని అన్నారు. కార్యక్రమంలో ఏపీఐఐసీ డైరెక్టర్ గంగాధర్‌రెడ్డి, అగ్రహారం సొసైటీ డైరెక్టర్ రాఘవరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మురళీమోహన్‌రెడ్డి, ఎంపీటీసీలు శ్రీనివాసులు, కనపర్తి సుబ్బారెడ్డి, సర్పంచ్‌లు చంద్రశేఖర్, పెద్దిరెడ్డి, తవ్వారిపల్లె అమరేశ్వర్‌రెడ్డి, గృహసారథుల కన్వీనర్ గోపాల్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి నాగిరెడ్డితో పాటు మండలంలోని నాయకులు కన్వీనర్లు పాల్గొన్నారు.

గౌతమి ఇంజినీరింగ్ కాలేజిలో వర్క్‌షాప్

ప్రొద్దుటూరు కల్చరల్ : గౌతమి మహిళా ఇంజినీరింగ్ కాలేజిలో బీటెక్ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఫండమెంటల్స్ ఆఫ్ మిషన్ లెర్నింగ్‌పై జాతీయ స్థాయి వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ వర్క్‌షాప్‌లో అసినార్ టెక్నాలజీస్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నట్లు కళాశాల కోడైరెక్టర్ శైలూషా తెలిపారు. ఈ సందర్భంగా సీఎస్‌ఈ విభాగం హెచ్‌ఓడీ అయ్యవారయ్య మాట్లాడుతూ టెక్నాలజీ రంగంలో అభివృద్ధి మానవ జీవితాన్ని సులభతరం చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ బాబమ్మ, డైరెక్టర్లు నాగూర్, రవీంద్రనాథ్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ రామరాజు, విద్యాసలహాదారుడు డాక్టర్ ఉమాకాంతం, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులకు శిక్షణ ఇస్తున్న అధ్యాపకుడు

యోగాతో మహిళల ఆరోగ్య సమస్యలకు చెక్

ప్రొద్దుటూరు కల్చరల్ : మహిళల ఆరోగ్య సమస్యలకు యోగా ద్వారా చెక్ పెట్టవచ్చని డాక్టర్లు కావ్య, వరుణ్ కుమార్‌రెడ్డి తెలిపారు. స్థానిక శ్రీకృష్ణ గీతాశ్రమంలో బుధవారం సంస్కృతి, వివేకానంద యోగా కేంద్రాల ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత యోగా శిక్షణా తరగతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ మహిళల ఆరోగ్య సమస్యలను దూరం చేసేందుకు యోగాకు మించిన చికిత్స వేరొకటి లేదన్నారు. సంస్కృతి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి ఒంటేరు శ్రీనివాసులరెడ్డి, యోగా గురువు నరేంద్రనాథ్ రెడ్డి మాట్లాడారు. యోగా గురువులు మనోహర్, మునిశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. కార్యక్రమంలో రవిశంకర్‌రెడ్డి, కోటా ఓబుళరెడ్డి, రమేష్, డాక్టర్ మధుసూదన్‌బాబు, డాక్టర్ కూరపాటి శ్రీనివాసరెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనివాసులు, గంగాధర్, మురళి పాల్గొన్నారు.

గడ్డివామి దగ్ధం

అట్లూరు : మండలంలోని నారాయణరాజుపేట గ్రామంలో బుధవారం విద్యుత్ వైర్లు రాపిడికి నిప్పురవ్వలు పడి మన్నెంపెద్ద రామసుబ్బారెడ్డికి చెందిన గడ్డివామి పూర్తిగా దగ్ధమైంది. రామసుబ్బారెడ్డి పశువుల మేత కోసం ఇటీవల రెండు ట్రాక్టర్ల వరిగడ్డిని కొనుగోలు చేసి వామి వేసుకున్నాడు. ఈ ప్రమాదంలో రూ.35 వేలు నష్టం వాటిల్లినట్లు బాధిత రైతు తెలిపాడు.

ఉపాధ్యాయ ఉద్యమ నిర్మాత వీణా విజయరామరాజు

కడప ఎడ్యుకేషన్: ఉపాధ్యాయ, విద్యారంగ సంక్షేమం కోసం జీవితాన్ని దారుపోసిన మహనుభావుడు వీణా విజయరామరాజు అని మాజీ శాసనమండలి సభ్యులు కత్తి నరసింహారెడ్డి పేర్కొన్నారు. బుధవారం కడపలోని ఎస్టీయూభవన్‌లో ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు రమణారెడ్డి అధ్యక్షతన వీణా విజయరామరాజు వర్ధంతిని, బాబు జగ్జీవన్ రాం జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథరెడ్డి, సీపీఐ, ఏఐటీయూసీ, ఎస్టీయూ నాయకులు పాల్గొన్నారు.

• పదేళ్ల తర్వాత మొర్రాయిపల్లెలో సీతారాముల కల్యాణం

చాపాడు : మండలంలోని మొర్రాయిపల్లె గ్రామంలో పదేళ్ల తర్వాత సీతారాముల కల్యాణ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర అటవీ సంస్థ అభివృద్ధి చైర్మన్ గుర్రంపాటి దేవేందర్‌రెడ్డి కుటుంబ సమేతంగా హాజరయ్యారు. పదేళ్ల క్రితం వివిధ కారణాల వల్ల కల్యాణం జరగలేదు. ఇటీవల గ్రామస్తులందరూ ఏకతాటిపై నిలిచి రామాలయాన్ని పునర్నిర్మించారు. ఈ క్రమంలో బుధవారం గ్రామస్తులందరూ కలసి సీతారాముల కల్యాణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇదే క్రమంలో ఉత్సవమూర్తుల విగ్రహాలతో గ్రామోత్సవం ప్రజలందరూ కలసి సంతోషాల నడుమ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శుభకరుణమ్మ, సర్పంచ్ శ్రీనివాసులరెడ్డి, గ్రామ పెద్దలు హాజరయ్యారు.



కల్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

• గరుడ వాహనంపై ఆదిచెన్నకేశవస్వామి

బద్వేలు అర్బన్: మున్సిపాలిటీ పరిధిలోని చెన్నంపల్లె గ్రామంలో గల శ్రీదేవి, భూదేవి సమేత ఆది చెన్నకేశవస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆరవరోజైన బుధవారం స్వామి వారు గరుడ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే స్వామి ఉత్సవ విగ్రహాలతో గ్రామోత్సవం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, అడా చైర్మన్ గురుమోహన్, నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త కె.రమణారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కె.రాజేశ్వరి, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ డైరెక్టర్ సుందర్‌రామిరెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్‌లు గోపాలస్వామి, సాయికృష్ణ, మున్సిపాలిటీ కన్వీనర్ యద్దారెడ్డి, ఆలయ ట్రస్టుబోర్డు చైర్మన్ రంగారెడ్డి, ధర్మకర్తలు, ఆయా వార్డుల ఇన్‌చార్జిలు, కౌన్సిలర్లు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

నేడు కల్యాణం :

ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలల్లో భాగంగా గురువారం స్వామి వారి కల్యాణం నిర్వహించనున్నట్లు ట్రస్టు బోర్డు చైర్మన్ తెలిపారు.

• కనుల పండువగా ముక్తిరామలింగేశ్వరస్వామి కల్యాణం





కల్యాణోత్సవంలో గంగాగౌరి సమేత ముక్తిరామలింగేశ్వరస్వామి, పాల్గొన్న భక్తులు

ప్రొద్దుటూరు కల్చరల్ : రామేశ్వరంలోని ప్రసిద్ధి చెందిన ముక్తిరామలింగేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి స్వామి వారి కల్యాణం కనుల పండువగా నిర్వహించారు. బుధవారం తెల్లవారుజామున శ్రీరామ చంద్రమూర్తి ప్రతిష్ఠించిన సైకత లింగానికి మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, రాజరాజేశ్వరిదేవి అమ్మవారికి కుంకుమార్చన నిర్వహించి స్వామి, అమ్మవార్లను శోభాయమానంగా అలంకరించారు. రాత్రి గంగాగౌరి సమేత ముక్తిరామలింగేశ్వరస్వామి ఉత్సవ మూర్తులను ప్రత్యేకంగా అలంకరించి కల్యాణ వేదికపై ఆశీనులను చేశారు. వేద పండితులు వేదమంత్రాలు, మంగళ వాయిద్యాల మధ్య స్వామి వారి కల్యాణం సుముహూర్తంలో వైభవంగా నిర్వహించారు. స్వామివారి కల్యాణం తిలకించడం వల్ల కలిగే శుభాలను అర్చకులు వివరించారు. కల్యాణం అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. రాత్రి పుర వీధుల్లో స్వామివారి గ్రామోత్సవం జరిగింది.

జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి

ప్రొద్దుటూరు : ప్రొద్దుటూరు నియోజకవర్గంలో ఈనెల 7 నుంచి చేపట్టే జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి తెలిపారు. పట్టణంలోని 3, 4, 30, 39, 43 వార్డు సచివాలయాల్లో సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లతో ఎమ్మెల్యే సమావేశాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రొద్దుటూరు నియోజకవర్గంలోని 82 సచివాలయాల పరిధిలోని గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, మండల కన్వీనర్ల ఇన్‌చార్జిలతో కలసి ఈనెల 7న జగనన్నే మా భవిష్యత్తు అనే కార్యక్రమాన్ని ప్రారంభించబోతున్నట్లు తెలిపారు. మా నమ్మకం నీవే జగన్ అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. పార్టీ ఇచ్చిన మెటీరియల్‌తో 93వేల ఇళ్లను సందర్శించి 2014 వరకు చంద్రబాబు పరిపాలనలో జరిగిన విషయాలను, 2019 నుంచి 2023 వరకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో విషయాలపై పోలికను వివరించాలన్నారు. నాలుగేళ్లు ఈ రాష్ట్ర ప్రజలకు మేలు చేశామని, చివరి సంవత్సరంలో చేసిన మేలును వారికి చెప్పి వారి ఓటును అభ్యర్థించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి కార్పొరేషన్ చైర్‌పర్సన్ జింకా విజయలక్ష్మి, సచివాలయ కన్వీనర్లు వల్లూరు నాగేంద్రారెడ్డి, కాకర్ల నాగేశారెడ్డి, కౌన్సిలర్లు వరికూటి ఓబుళరెడ్డి, పాతకోట మునివంశీధర్‌రెడ్డి, మీగడ దీప్తి చంద్రశేఖర్‌రెడ్డి, రావులకొల్లు అరుణ నాగేంద్ర, 3వ వార్డు ఇన్‌చార్జి కృష్ణార్జునరెడ్డి, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు పాల్గొన్నారు.



39వ వార్డు సచివాలయం వద్ద సచివాలయ గృహ సారథులు, కన్వీనర్లు, వలంటీర్లతో ఎమ్మెల్యే

మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి ఆధ్వర్యంలో 27, 29 వార్డు సచివాలయాల్లో సచివాలయాల కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లకు సమావేశం ఏర్పాటు చేశారు. జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

ప్రొద్దుటూరు : స్థానిక సుధా థియేటర్ వద్ద కొనిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొనిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వేసవి కాలంలో చలివేంద్రాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు. కొనిరెడ్డి ఫౌండేషన్ అధ్యక్షుడు, కొత్తపల్లె పంచాయతీ సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి మాట్లాడుతూ కొన్నేళ్లుగా పట్టణంలో మజ్జిగ, తాగునీటి చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా మజ్జిగను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి కార్పొరేషన్ చైర్‌పర్సన్ జింకా విజయలక్ష్మి, రాచమల్లు కిరణ్ కుమార్‌రెడ్డి, అవధాని నరాల రామారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు వల్లూరు నాగేంద్రారెడ్డి, కొనిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మజ్జిగను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రాచమల్లు